ప్రజాశక్తి

సోమవారం 1 ఏప్రిల్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

పెన్షన్-టెన్షన్

- 3వ తేదీ నుంచి సచివాలయాల వద్ద పంపిణీకి ఏర్పాటు
- ఐదేళ్ల తర్వాత మళ్లీ మార్పు!

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రతినెలా ఒకటో తేదీన సామాజిక పింఛను పొందుతున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఇతర సామాజిక తరగతుల వారికి ఈనెల పింఛను సొమ్ము ఎప్పుడు అందుతుందనే అంశంపై టెన్షన్ మొదలైంది. ఐదేళ్లుగా ఒకటో తేదీన వాలంటీర్ల ఇంటికే వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. పలుచోట్ల వాలంటీర్ల పనితీరు వివాదస్పదం కావడం, ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో కొంత మంది చేసిన ఫిర్యాదులతో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయవద్దని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఇందుకు ప్రత్యామ్నాయం చూసుకోవాలని ఎన్నికల కమిషన్



సూచించింది. గుంటూరు జిల్లాలో 2,61,598 మంది పింఛనుదారులు ఉండగా వీరికి ప్రతినెలా రూ.81,47,76,500 ప్రభుత్వం అందిస్తోంది. పల్నాడు జిల్లాలో 2,83,119 మంది లబ్ధిదారులకు రూ.84,58,51,500 అందిస్తున్నారు.

ప్రతినెలా మొదటి వారంలో మూడు రోజుల పాటు పింఛను ▶ 2లో

ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు

ఎన్నికల కోడ్ పూర్తయ్యే వరకు ఇంటి వద్ద పంపిణీ చేయకూడదు. ఏ సచివాలయం పరిధిలోని లబ్ధిదారులు ఆ సచివాలయానికి వెళ్లి పింఛను సొమ్ము తీసుకోవాలి. ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డులు తీసుకువెళ్లాలి. పింఛనుదారులు పింఛను పుస్తకం తీసుకురాకూడదు. పుస్తకంపై సిఎం ఫొటో ఉంటుంది కనుక ఇది ఎన్నికల కోడ్‌కు విరుద్ధం. సచివాలయం వద్ద తొక్కిసలాటకు అవకాశం లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

రూ.34 లక్షలకుపైగా నగదు సీజ్

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు నిర్వహించిన తనిఖీల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిధిలో రూ.53,400, రూ.1,22,310 విలువైన రాజకీయ బ్యాడ్జీలు, తెనాలి నియోజకవర్గ పరిధిలో వాహనాల తనిఖీల్లో రూ.1,09,700, తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.56 వేలు నగదుకు సరైన ఆధారాలు చూపకపోవటంతో సీజ్ చేశారు. కాగా జిల్లాలో మార్చి 30వ తేదీ వరకూ రూ.1,26,77,940లు సీజ్ చేయగా, ఇప్పటి వరకూ రూ.1,29,65,950లు సీజ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు

బిజెపికి ప్రతికూల పవనాలు

- దేశంలో అతిపెద్ద కుంభకోణంగా ఎలక్టోల్ బాండ్లు
- ప్రజల దృష్టిని మరల్చేందుకే ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అరెస్టు
- ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించుకోవాలి
- రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

దేశవ్యాప్తంగా బిజెపి దానికి మద్దతిచ్చే పార్టీలకు వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు అన్నారు. బిజెపికి మేకపోతు గాంభీర్యం మినహా సానుకూల పరిస్థితులు దేశంలో ఎక్కడా లేవన్నారు. మండలంలోని చినకాకానిలో సిపిఎం విస్తృత సమావేశం ఆ పార్టీ నాయకులు వి.పూర్ణయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. సిపిఎం నాయకులు వై.గంగాధర్‌రావు చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించిననానంతరం మధు మాట్లాడారు. ప్రజలకు ఏం చేసిందో చెప్పుకోవడానికి బిజెపి వద్ద ఒక్క అంశం కూడా లేదన్నారు. అధికారంలోకి వచ్చాక నల్ల ధనాన్ని వెలికి తీస్తాం, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తాం అని నమ్మించి దేశాన్ని మోసం చేసిందన్నారు. అవినీతికి తాము వ్యతిరేకం అని చెప్పుకుని ఇప్పుడు అదే అవినీతిలో కూరుకుపోయిందని, అతిపెద్ద కుంబకోణమైన ఎలక్టోరల్ బాండ్లు అందుకు తాజా ఉదాహరణని చెప్పారు. అయితే దీన్నుండి ప్రజల దృష్టి పడకుండా ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టును రంగం మీదికి తెచ్చిందన్నారు. అరెస్టుపై ఇతర దేశాలూ చర్చిస్తున్నాయని చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయని పార్టీకి రాష్ట్రంలోని అధికార ప్రతిపక్షాలు మద్దతివ్వడం సిగ్గుచేటన్నారు. ఈ నేపథ్యంలో ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశ వనరులన్నింటినీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని ▶ 2లో

నీటితొట్టిలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి

పోలీసులకు సమాచారమిచ్చి అంతులేని యాజమాన్యం - పాఠశాలలో మృతదేహాలతో తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన

వార్త మెయిన్‌లో



గుండ్లకమ్మలో నీటి చెలమ



గొంతెండిన గుండ్లకమ్మ

- 20 గ్రామాలకు పైగా తాగునీటి కష్టాలు
- మూలనపడ్డ రక్షితనీటి పథకాలు
- నీరు, మేత లేక అల్లాడుతున్న మూగజీవాలు

8లో



రంజాన్ వేళలు


ఇఫ్తార్ (సోమవారం సాయంత్రం) : 6.26

సహరీ (మంగళవారం ఉదయం) : 4.46

పంట కోసం తంటాలు..!

అరుతడి పంటలు సాగు చేసుకోవాలని చెప్పిన ప్రభుత్వం నీటి సరఫరాలో చేతులెత్తేయడం.. వర్షాలను నమ్మకుంటే అవి ముఖం చాటేయడం దరిమిలా సాగు నీటి కోసం రైతులు నానా అవస్థ పడుతున్నారు. చేతికొచ్చే పంటను వదులుకోలేక పొలాకు నీటి తడులు అందాలంటే కిలో మీటర్ల దూరంలోని నీటిని ట్యాంకర్లు, పైపులతో తరలించడానికి తడిసి మొపడవుతున్న ఖర్చును భరించలేక యాతన పడుతున్నారు.

2లో



నీటికోసం కిలోమీటర్ల మేర రైతులు ఏర్పాటు చేసుకున్న పైపులు

సాగు తొలిదశలో ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చి మిర్చి మొక్కలు నాటుతున్న రైతులు

వాగు నుండి నీటిని తోడుతున్న ఇంజన్



చంద్రబాబును కలిసిన జంగా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఆదివారం బాపట్లలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడిని కలిశారు. త్వరలో గురజాలలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరనున్నట్టు జంగా తెలిపారు. చంద్రబాబును కలిసిన వారిలో నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, గురజాల అభ్యర్థి యరపతినేని శ్రీనివాస్ రావు, పలువురు టిడిపి నాయకులు ఉన్నారు. 3 నెలల క్రితమే టిడిపి లోకి చేరేందుకు సిద్ధపడ్డ జంగా వేర్వేరు కారణాల వల్ల వాయిదాపడుతూ వచ్చింది. ప్రస్తుతం వైసిపిలో ఎమ్మె ల్సీగా ఉన్నారు. వచ్చే ఏడాది వరకు ఆయన ఎమ్మెల్సీ పదవిలో కొన సాగ నున్నారు. టిడిపి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించినా ఈసారి అవకాశం దక్కలేదు. ఈ నేపథ్యంలో టిడిపి అధికారంలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ మేరకు ఆయన పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు.



తిరిగి వైసిపిలో చేరిన ఒకటవ వార్డు కౌన్సిలర్ సుధాకర్

మళ్లీ వైసిపిలో చేరిన కౌన్సిలర్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఏ నాయకులు ఏ పార్టీలో ఉంటున్నారో తెలియని అయోమయ స్థితిలో ఉంది. గణపవరం 1వ వా ర్డు వైసిపి కౌన్సి లర్ తులం సుధాకర్ 48 గంటలు కూడా కాక ముందే తిరిగి సొంత గూటికి చేరారు. తులం సుధాకర్ శుక్రవారం సాయంత్రం హైద్రాబాద్ లో తెలుగుదేశం పార్టీలో చేరారు. అయితే 48 గంటలు కూడా కాక ముందే ఆదివారం నాడు తిరిగి వైసిపిలో చేరారు. గ్రామ పంచాయతి మాజీ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు కెల్లం పల్లి సుందరరావు నివాసములో ఆ పార్టీ కార్యకర్తలు, పార్టీ శ్రేణుల తో ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. దీంతో అక్కడున్న వారందరూ ఆలోచనలో పడ్డారు.



కారంపూడిలోని గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్

ప్రజాశక్తి - కారంపూడి

రానున్న సాధారణ ఎన్నికల దష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యలో భాగంగా పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న గార్లపాడు, ఒప్పిచర్ల, వేపకం పల్లి గ్రామాలలోని పలు ప్రాంతాల్లో కారంపూడి సిఐ, ఎస్ఐ ల ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్ కేంద్ర పోలీసు బలగాలు, స్థానిక పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శక, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలకు భరోసా కల్పించేందుకు ఈ మార్చ్ నిర్వహించామన్నారు. గ్రామంలో శాంతి భద్రతల పరంగా సమస్యలు తలెత్తినా స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలనీ వారు తెలిపారు.

పంట కోసం తంటాలు..!

- ఎండుతున్న పంటలు కాపాడుకునేందుకు రైతుల అవస్థలు
- వాగులు, చెరువులు, కుంటల్లో నీటి కోసం అన్వేషణ
- కిలోమీటర్ల మేర పైపులు ఏర్పాటు చేసి తరలింపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వర్షాలు సరిగా లేకపోవడం, సాగర్ నుండి సరిపడా నీరు సరఫరా అయ్యే పరిస్థితులు లేకపోవడంతో ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు సైతం ఇదే విషయాన్ని పదేపదే చెప్పారు. దీంతో రైతులు మిర్చి, మొక్కజొన్న, పొగాకు వంటి ఆరుతడి పంటలతోపాటు కూరగాయలు సాగు చేశారు. ప్రభుత్వ ప్రకటనతో బయపడిన కొంతమంది రైతులు పంటలే సాగు చేయలేదు. సాగైన పైర్లకు సైతం ప్రభుత్వం నీరు సరిగా



యలమంద గ్రామంలో ఎండిపోయిన మొక్కజొన్న

ఇవ్వకపోవడంతో పైరును బతికించుకోవడానికి రైతులు నానా అగచాట్లు పడ్డారు. నరసరావుపేట మండలంలోని గురవాయపాలేనికి చెందిన రైతులు గ్రామ శివారులో ఉన్న చెరువు నుండి ట్రాక్టర్‌కు పంపుసెట్టు ద్వారా నీటిని తోడి సుమారు 3 కిలో మీటర్లకు పైగా నీటిని పైపులు ద్వారా పొలాలకు పెట్టుకున్నారు. ఇందుకుగాను ఆర్థికంగా ఎంతో భారాన్నీ మోస్తున్నారు. సొంత ట్రాక్టర్ ఉన్నా ఎకరా మిర్చి తోటకు తడిపేందుకు రూ.8 వేలు వరకూ ఖర్చు చేస్తున్నారు.

ప్రస్తుతం సాగులో ఉన్న పొలాల్లో కొన్నింటికి బోర్లున్నా ఎండ తీవ్రత నేపథ్యంలో భూగర్భ జలం అడుగంటి నీరు పడడం లేదు. ఈ నేపథ్యంలో పంటను వదిలేసుకోవడమా? ఎంత ఖర్చునైనా భరించి దూరాబారం నుండి నీరు తలరించుకోవ డమా? అనే సందిగ్ధంలో రైతులు సతమతం అవు తున్నారు. చేతికొచ్చిన పంటను చేజేతులా వదిలేసుకోక అప్పులు చేసి మరీ కష్టాలు పడుతున్నారు.



సాగు ఆరంభంలో మొక్కలు బతికించేందు పొలంలో ఏర్పాటు చేసుకున్న ట్యూబులు

ఎకరా తడపడానికి రూ.8 వేల ఖర్చు

గుడిపూడి బాజి, కౌలురైతు, గురవాయపాలెం, నరసరావుపేట మండలం



సొంతపొలంతోపాటు మరికొంత పొలాన్ని కౌలుకు తీసుకుని మిర్చి, పొగాకు సాగు చేశాను. నీరు సరిగా అందక పంట చివరి దశలో పొలాలు బెట్టకొచ్చాయి. గ్రామంలోని చెరువు నీటిని ట్రాక్టర్ల ద్వారా రెండు మూడు కిలోమీటర్ల వరకు పైపులు ద్వారా పొలానికి పెట్టుకుంటున్నాం. గత 20 ఏళ్లలో ఎప్పుడూ ఈ పరిస్థితి లేదు. రైతులంతా వేలకువేలు ఖర్చుచేసి గ్రామ సమీపంలోని ఏడుమంగళం వాగు నీటిని నిల్వ చేసేందుకు గుంటలు తీయించి ఆ నీటి ద్వారా పంటలు బతికించాం. ఇప్పటికే దిగుబడులు తగ్గగా అదనంగా అవుతున్న ఖర్చులతో అప్పులపాలవుతున్నాం. వ్యవసాయం అంటేనే భయమేస్తోంది.

నీరు రాక మొక్కలు ఎండిపోయాయి.

కోండ్రు పిచ్చారావు, కౌలురైతు, కుంకలగుంట, నకరికల్లు మండలం.

ఆరుతడికి నీరు వస్తాయన్న ఆశతో 11 ఎకరాలు మిర్చి సాగు చేశాను. నీరు రాకపోవడంతో మొక్కలు ఎండిపోయాయి. ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి పొలానికి పెట్టాను. ఆ తర్వాత మిచౌంగ్ తుపానుకు బెట్ట పరిస్థితులు నుండి మొక్కలు పచ్చబడడంతో మళ్లీ సాగుపై ఆశలు చిగురించాయి.

అయితే ఇప్పుడు నీరు లేకపోవడంతో పొలంలో బావి తీయించి ఇంజన్ ద్వారా పంటను సాగు చేశాను. ఆశించిన మేర నీటి లభ్యత లేకపోవడంతో కొంత పంట ఎండిపోయింది. దిగుబడి కూడా బాగా తగ్గి నష్టాల్లో కూరుకుపోయాం.

పెన్షన్-టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

సొమ్ము ఇంటికి వచ్చి వాలంటీర్లు ఇవ్వడం వల్ల లబ్ధిదారులు చాలా వరకు సంతృప్తిగా ఉన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలతో ప్రభుత్వం సచివాలయం ఉద్యోగుల ద్వారా పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 3వ తేదీ నుంచి మూడు రోజులపాటు ఈ పంపిణీ చేపట్టనున్నారు. అయితే మంచంలో ఉన్న వృద్ధులు, కదలలేని స్థితిలో ఉన్న వికలాంగులు, పక్షవాతం తదితర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారి గురించి ప్రభుత్వం స్పష్టతివ్వలేదు. దీంతో వారు, వారి తరుపున బంధువులు సచివాలయం వద్దకు ఎలా వెళ్లాలా అని మధనపడు తున్నారు. అయితే మొత్తం పంపిణీలో 90 శాతం పూర్తయిన తరువాత మం చంలో ఉన్న వారికి, పూర్తి వైకల్యంతో ఉన్న వారికి సచి వాలయ ఉద్యోగులే వెళ్లి ఇచ్చే అవ కాశం ఇస్తారని అధికార వర్గాలు భావి స్తున్నాయి.

దాదాపు ఐదేళ్ల తరువాత మళ్లీ కార్యాలయాలకు వెళ్లి పింఛను తీసు కోవాల్సివస్తుందని పలువురు లబ్ధిదారులు వాపో తున్నారు. గత ప్రభుత్వం హయాంలో పంచాయతీ కార్యాలయం, మండల కార్యాలయం, పోస్టాఫీసు, బ్యాంకులు ఇలా వేర్వేరు విధానాల ద్వారా పంపిణీ జరిగితే లబ్ధిదారులు రవాణాతో అనేక వ్యయప్రయాసలకు గురయ్యేవారు. తిరిగి మళ్లీ ఇప్పుడు ఇంటి నుంచి సచి వాలయంకు వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడటం వల్ల కొంత మంది ఆందోళన పడుతున్నారు.

బిజెపికి ప్రతికూల పవనాలు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. రాష్ట్రానికి ఒక్క పైసా నిధులివ్వలేదని, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, కడప స్టీల్ ఫ్యాక్టరీ, దుగ్గరాజుపట్నం పోర్టు, కేంద్ర విద్యా సంస్థల ఏర్పాటును విస్మరించి అన్యాయం చేసిందని మండిపడ్డారు. మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు నిత్యావసరాల ధరలనూ విపరీతంగా పెంచారని, చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చారని అన్నారు. పంటలకు మద్దతు ధర హామీని తుంగలో తొక్కడంతో పాటు రైతు సమస్యలపై ఢిల్లీలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు చేస్తున్న ఆందోళనపైనా నిరంకుశంగా అణచివేతకు పాల్పడిందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్షాలపై దాడులకు పాల్పడుతోందని, మతఘర్షణలు సృష్టిస్తోందని అన్నారు. ఈ పరిస్థితుల్లో బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రాష్ట్రంలో బిజెపితో జతకట్టిన టిడిపి, జనసేనతోపాటు నిరంకుశ, ప్రజా వ్యతిరేక విధానాల అమలు చేస్తున్న వైసిపిని ఓడించాలని, ఇండియా బ్లాక్ పార్టీలను గెలిపించాలని కోరారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేసిన నరేంద్ర మోడీతో కూటమి కట్టి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు నడిపిస్తామని టిడిపి, జనసేన ఎలా చెబుతున్నాయని నిలదీశారు. బిజెపి పాలనలో రాష్ట్రానికి ఒరిగిన మేలేంటో చెప్పాలన్నారు. మద్యాన్ని నిషేధించాకే ఓట్లు అడుగుతామని గత ఎన్నికలప్పుడు చెప్పిన వైసిపి ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లడుగుతుందని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించాలని కోరిన ప్రతి ఒక్కర్నీ అణచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. మంగళగిరి నియోజకవర్గంలో సిపిఎం అనేక పోరాటం నిర్వహిం చిందని, రైతు, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యలపైన, ఇళ్ల పట్టాల కోసం చేనేత కార్మికుల సమస్యలపైన ఉద్యమించిందని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో 'ఇండియా' ఫోరం బలపిచ్చే సిపిఎం, వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన మోడీని ప్రశ్నించాల్సింది పోయి కేసులకు బయపడి మోడీకి జగన్, చంద్రబాబు సలాం చేస్తున్నారని విమర్శించారు. రైతులు, ఇతర అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిత్యం పోరాడుతోందని, మంగళగిరి నియోజకవర్గంలో వేలాది మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించడానికి కృషి చేసిందని వివరించారు. ప్రజల మధ్య ఉండి సమస్యలపై పోరాడే సిపిఎం, ఇతర వామపక్ష, ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ, మాట్లాడారు. టి.బ్రహ్మయ్య, జి.శ్రీనివాసరావు, నాగరాజు, ఎం.శ్రీనివాసరావు, కె.సాంబశివరావు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రభుత్వ మద్యం దుకాణాలు అవినీతిమయం

- కావాల్సిన బ్రాండ్ దొరకట్లేదు
- బెల్టుషాపులకు అమ్ముతున్నారు
- నకిరేకల్లు మండలంలో మందుబాబుల ఆరోపణ



ప్రజాశక్తి-నకరికల్లు

ప్రభుత్వ మద్యం దుకా ణాలు అవినీతికి నిల యాలు గా మారా యని మద్యం ప్రియులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. నకరి కల్లు మండలంలో గుండ్లపల్లి, నకరికల్లు, చల్లగుండ్ల, కుంకల గుంట, దేచ వరం గ్రామాల్లో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉన్నాయి. అందులో పని చేసే సిబ్బంది ఇక్కడి మద్యాన్ని బెల్ట్ షాపుల వారికి ప్రభుత్వం నిర్దేశించిన రేటు కంటే ఎక్కువ విక్రయించి సొమ్ము చేసుకుంటు న్నారు. క్వార్టర్‌పై అదనంగా పది రూపాయలు తీసుకుంటున్నారు. ఈవిధంగా కొనుగోలు చేసిన మద్యాన్ని బెల్ట్ షాపుల్లో క్వార్టర్ బాటిల్‌పై అదనంగా రూ.50 తీసుకుని అమ్మకాలు జరుపు తున్నారు. మందుబాబులకు కావలసిన బ్రాండ్ ప్రభుత్వ మద్యం దుకాణంలో దొరకకపోవడంతో బెల్ట్ షాపుల దగ్గర అధిక రేట్లకు కొనుగోలు చేయక తప్పట్లేదని వారు చెబుతున్నారు.

గతంలో చాలామంది ఎక్సైజ్ అధి కారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని అంటున్నారు. ఆయా గ్రామాల్లోని బెల్ట్‌షాపుల్లో మద్యం విక్ర యాలు జోరుగా సాగుతున్నా ఎక్సైజ్, సెబ్ అధికారులు ఏం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద కూర్చుని మద్యం తాగేందుకు అనుమతులు లేవు. అయిన ప్పటికీ నకరికల్లులోని మద్యం దుకాణం నిర్వహించే ఓ షాపు పక్కనే అన్ని హంగులతో ఓ గది ఏర్పాటు చేశారు. అక్కడే మద్యం సేవిస్తున్నారు. మద్యం సేవించే వారు అక్కడ గొడవలు పడిన సందర్భాలూ లేకపోలేదు. . ప్రతిరోజు నగదు వేలల్లో చేతులు మారుతున్నాయి. ఈ విషయమై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



చంద్రబాబుకు పేదలంతా బుద్ధి చెబుతారు

మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వచ్చే ఎన్నికల్లో పేదలంతా టిడిపికి తగిన రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర మంత్రి విడదల రజిని చెప్పారు. స్థానిక చంద్రమౌళినగర్ వైసిపి కార్యాలయంలో ఆదివారం పలువురు దళితులు మంత్రి విడదల రజని సమక్షంలో వైసిపిలో చేరారు. మంత్రి మాట్లాడుతూ ట్రక్కు డ్రైవర్‌కు, ఉపాధి కూలీలకు సిఎం జగన్ ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారంటూ చంద్రబాబునాయుడు అవహేళనగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ధనవంతులకు మాత్రమే రాజకీయ అవకాశాలు దక్కేలా చంద్రబాబు విధానాలు ఉన్నాయన్నారు. ఆయన ఒక్క పేద నాయకుడికి అయినా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించారాఅని ప్రశ్నించారు. వైసిపిలోనే ఎస్‌సిలకు తగిన గుర్తింపు ఉందని

గుంటూరు నగర 44వ డివిజన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి మద్దూరి వెంకటేశ్వరరావు తెలిపారు. తాను డివిజన్ ప్రధాన కార్య దర్శిగా, బూత్ కమిటీ ఇన్‌చార్జిగా పార్టీ కోసం అవిశ్రాంతంగా పని చేశానని అయినా తెలుగుదేశం పార్టీలో తనకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. ఎన్నికల పరిశీలకుడు రాతంశెట్టి సీతా రామాంజనేయులు, పార్టీ నాయకులు విడదల గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో ప్రార్థనల్లో మంత్రి రజని

ఈస్టర్ పండగ సందర్భంగా స్థానికంగా ఉన్న పలు చర్చిలలో జరిగిన ప్రార్థనల్లో మంత్రి రజని పాల్గొన్నారు. నగరంలోని తెలుగు బాప్టిస్టు చర్చి, సీఎస్ఐ చర్చి, కపా మినిస్ట్రీస్, వెస్ట్ ప్యారిస్, జార్జిపేట, ఏటీ అగ్రహారం, తుఫాన్ నగర్, గుజ్జనగుండ్ల లూథరన్ చర్చి తదితర చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు.

భర్తపై హత్యాయత్నం

ప్రజాశక్తి-వినుకొండ



నాయిని ప్రభుదాసు

నిద్రిస్తున్న భర్త మర్మాంగంపై మరిగే నీటిని పోసి భార్య హత్యా యత్నానికి పాల్పడిన సంఘటన విను కొండ పట్టణంలోని హను మాన్ నగర్‌లో ఆదివారం తెల్లవారుజామున జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం గ్రామానికి చెందిన నాయిని ప్రభుదాసు, అనూషాలు కొన్ని రోజులుగా హను మాన్‌నగర్ 13వ లైన్‌లో నివసిస్తున్నారు. కుటుంబ కలహాల కారణంగా భార్యాభర్తలు కొన్ని నెలలుగా వేర్వేరుగా ఉంటున్నారు. నాలుగు నెలల క్రితం పెద్దమనుషుల సమక్షంలో పంచాయతి చేసిన భార్య తల్లి దండ్రులు మునగాల సుబ్బారావు, అకమ్మలు కూతురిని కాపురానికి పంపారు. వినుకొండలో నెలవారి వాయిదాల పద్ధతిలో వ్యాపారం చేసుకునే ప్రభుదాసు తన భార్యని వారం క్రితం వినుకొండకు తీసుకువచ్చి .. హనుమాన్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. లుంగీ కట్టుకొని నిద్రిస్తుండగా తన మర్మాంగంపై మసిలి పోతున్న వేడి నీటిని పోసి హత్యాయత్నం చేసిందని బాధితుడు వాపోయాడు. భార్య తల్లి దండ్రులు, వారి కుటుంబ సభ్యులు ఒక పథకం ప్రకారం అనూషాతో తనను చంపేందుకు యత్నించారని ఆరోపించాడు. ఈ ఘటనలో తీవ్ర గాయా లపాలైన ప్రభుదాసు వినుకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు వినుకొండ పోలీ సులు కేసు నమోదు చేశారు. అనూషను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని గెలిపించాలని, సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఆదివారం పట్టణ సమీపంలో ఎస్.ఆర్.కె.టి కాలనిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు యథాప్రకారం కొనసాగాలంటే వైసి పికి పట్టం కట్టాలన్నారు. గత ఎన్నికలలో అధికారం లోకి వచ్చాక మేనిఫెస్టోలో పెట్టిన హామీలను చంద్రబాబునాయుడు నేరవేర్చకుండా ప్రజలను మోసం చేశారన్నారు. వైసిపిని ఓడించేందుకు ఎన్ని పార్టీలు ఏకమై వచ్చినా ఫలితం ఉండదన్నారు. రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని ఆదర్శ కాలనీగా తీర్చి దిద్దుతానన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాటిస్తే కట్టుబడి పనిచేయాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి,తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి అపర్ణ అమరావతి వన్ బహుళ అంతస్తు సముదాయంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అపార్ట్మెంట్ వాసులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసిపి నియోజకవర్గ అభ్యర్థి మురుగుడు లావణ్య, మాజీ శాసనసభ్యురాలు కాండ్రు కమల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ ఒక నాయకుడు మాట ఇస్తే ఆ మాటకు కట్టుబడి పని చేసే విధానాన్ని ప్రజలందరూ పరిశీలించాలని ఆయన కోరారు. నియోజవర్గంలో జరిగిన పలు ప్రైవేట్ అపార్ట్మెంట్ల నిర్మాణాలు విషయంలో తాను ఎటువంటి జోక్యం చేసుకోలేదని తెలిపారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపాలిటీలను కలిపి నగరపాలక సంస్థగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నగరపాలక సంస్థ పరిధిలో ఈ ప్రాంతంలో అనేక రహదారుల నిర్మాణం పూర్తి చేశామని పేర్కొన్నారు.



కంచర్లపాలెంలో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముమ్మరమైంది. టిడిపి జనసేన బిజెపి కూటమి తెనాలి నియోజకవర్గ అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ఆదివారం రాత్రి రూరల్ గ్రామం కంచర్లపాలెం లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కూటమి సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామని, అదే సమయంలో పేదలకు సంక్షేమ పథకాలు కూడా అమలు చేస్తామని చెప్పారు. ఇంటింటికి తిరిగి తనను గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. అలాగే మధ్యాహ్నం మారీసుపేట పెండ్యాల కళ్యాణమండపంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల క్లస్టర్, బూత్ స్థాయి నాయకులతో సమావేశం అయ్యారు. మరోవైపు కుమార్ పంప్స్ కాలనీలో మనోహర్ భార్య మనోహరం ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్యాల వెంకటరావు, మాజీ జెడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, అడపా సంపత్ రాయుడు, ఎం.యుగంధర్, వై.అనిత, జెట్టి రేణుక, న్యాయవాది అనిత పాల్గొన్నారు.

శావల్యాపురం తహశీల్దార్ లక్ష్మీ లావణ్య బదిలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

శావల్యాపురం మండల తహశీల్దార్ ఎన్. లక్ష్మి లావణ్య ఆరోగ్య సమస్యలు దృష్ట్యా సి.సి.ఎల్.ఏ నుండి ముందస్తు అనుమతితో శావల్యాపురం నుండి తూర్పు గోదావరి జిల్లాకు బదిలీకి అనుమతి కోరారు. అనంతరం పునర్ నియామకం కోసం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ శివశంకర్ లోతేటి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారి అనుమతి కోసం ప్రతిపాదనలు సమర్పించినట్లు కలెక్టర్ కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు పొందిన తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.



తమ్మవరంలో నాయకులు,కార్యకర్తల సమావేశం

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ గెలుపునకు కృషి చేయాలని మండల టిడిపి అధ్యక్షులు అర్తిమళ్ల రమేష్ కోరారు. ఆదివారం మండలంలోని తమ్మ వరంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లా డుతూ పార్టీల కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని, ప్రవీణ్‌ని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో. ఎస్. బాలకృష్ణ, పి.సాంబశివ రావు, 5 మెన్ కమిటీ అధ్యక్షులు బి.గోపాలరావు, ఎం. వెంకట సత్యనారాయణ, మాజీ ఎంపిపి జి.బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రశ్నించేవారిపై కేసులు పెట్టడమే వైసిపి లక్ష్యం

ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా, ప్రశ్నించేవారిపై కేసులు నమోదు చేయటం వైసిపికి లక్ష్యంగా మారిందని అందుకే ఆ పార్టీని ఓడించడమే లక్ష్యంగా తెలుగు దేశంలో చేరుతున్నట్లు తమ్మవరం నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని తమ్మవరానికి చెందిన నాయకులు కూరపాడు మండల టిడిపి అధ్యక్షులు అర్తిమళ్ల రమేష్ సమ క్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లా డుతూ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని సూచించారు. మండల ముఖ్య నేతలు పి.బాలయ్య,ఎ.ప్రసాదు, జి.కోటేశ్వరరావు, సిహెచ్ బుల్లిబాబు, దిలీపు, షబ్బీర్, మస్తాన్ షరీఫ్ పాల్గొన్నారు.

దావా సమను
మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి
(సీనియర్ డివిజన్) కోర్టు, నరసరావుపేట
ఓ.యస్.188/2017

వడ్డవల్లి తులసి .... వాది

ఎదిరి

1) జగతాపు జగన్నాధరావు (D1-Died)
మరియు ఇతరులు ... ప్రతివాదులు

To

(D6) జగతాపు సురేష్, తండ్రి జగన్నాధరావు (లేట్), నివాసము, డోర్ నెం. 10-8-29 మరియు 29/1, అరండల్ పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబర్ దావాలో, మీకు దావా సమనులు పంపగా, మీరు తీసుకోనందున, మీకు నోటీసు నిమిత్తమై, శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా దావా సమను పంపుటకు ఆర్డర్ వేసియున్నారు. ది. 22-04-2024 వ తేదికి వాయిదా అయివున్నది. కావున ది. 22-04-2024 వ తేదిన, ఉదయం గం 10.30 నిముషములకు శ్రీ కోర్టు వారి యెదుట, స్వయముగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరు అయ్యి, మీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపు కోవలసియున్నది. లేనియెడల మీ పరోక్షమందు చట్ట ప్రకారము తీర్మానించబడునని, ఇందుమూలముగా మీకు తెలియజేయడమయినది.

వాయిదా తేది : 22-04-2024

శ్రీ డి.వి.డి.నాగేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది, నరసరావుపేట,
సెల్ నెం. 9849122871.

దగ్గర్లో ఆస్పత్రి.. దూరంగా వైద్యం..

- ఉచిత వైద్యసేవలు పొందలేని పేదలు
- పనిచేయని పరికరాలు.. అందని కీలక మందులు..
- రాత్రి వేళల్లో అందుబాటులో ఉండని సిబ్బంది
- ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించక తప్పని దుస్థితి

పరికరాలున్నా సరిగా పనిచేయవు.. అవసరమైన మందులన్నీ ఉండవు.. వైద్యులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండరు వెరసి సామాన్యులకు ఉచిత వైద్య సేవలు దూరమవుతున్నాయి. అందుబాటులో ప్రభుత్వాస్పత్రి ఉన్నా వైద్యం దక్కడం లేదు.



ప్రజాశక్తి - చిలకలూరిపేట

నియోజకవర్గ కేంద్రం, మున్సిపాల్టీ అయిన చిలకలూరిపేటలో ఒక ఏరియా ఆస్పత్రి, ఆరు అర్బన్ హెల్త్ సెంటర్లు (యుహెచ్‌సి) ఉన్నాయి. దీంతోపాటు మండలంలోని కావూరులో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) ఉంది. ఈ ఆస్పత్రులకు ఎక్స్‌రే, రక్త పరీక్షలు, ఇతర రోగ నిర్ధారణకు సంబంధించిన వైద్యపరికరాలు సమకూర్చారు. ఏరియా ఆస్పత్రికి ప్రతిరోజూ ఓపీ 80-130 ఉండగా ఇతర ఆస్పత్రుల్లో 30-40 వరకూ ఉంటోంది. వీరితోపాటు అంగన్వాడీ కేంద్రాల్లో నమోదైన గర్భిణులు, బాలింతలు 2500 మంది వరకూ ఉన్నారు. వారు కూడా వివిధ సందర్భాల్లో ప్రభుత్వాస్పత్రులకే పరీక్షలు, వైద్యం కోసం వస్తుంటారు.

పట్టణంలోని కొన్ని ఆస్పత్రుల్లో ఎక్స్‌రే పరికరాలు సరిగా పనిచేయకపోవడంతో రోగులు బయటకు వెళ్లి తీయించుకోవాల్సి వస్తోంది. ముఖ్యమైన కొన్ని మందులు కూడా బయట కొనుక్కోవాలని రాసివ్వడంతో పేదలకు ఆర్థిక భారం తప్పడం లేదు. రాత్రివేళల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలనే నిబంధనా అమలు కావడం లేదు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ ఆస్పత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి. ఆ తర్వాత 9 గంటల వరకూ ఫోన్‌కు అందుబాటులో ఉండాల్సి ఉంది. అవసరమైతే ఆ సమయంలో ఆస్పత్రికి రావాల్సి ఉంటుంది. 100 పడకలున్న ఏరియా ఆస్పత్రిలో రాత్రి వేళల్లో ఒక నర్సు, వైద్యులు విధుల్లో ఉండాలనే నిబంధనా అమలు కావడం లేదు. దీంతో చాలామంది సాయంత్రం, రాత్రి వేళల్లో ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. గర్భిణులకు రాత్రివేళల్లో పురిటి నొప్పులు వస్తే ప్రైవేటు ఆస్పత్రులే దిక్కవుతున్నాయి.

మరోవైపు ఆస్పత్రులకు సరైన రక్షణ వ్యవస్థ కరువైంది. అగ్ని మాపక పరికరాలు సరిగా పని చేయడం లేదు. సిసి కెమెరాలు ఉన్నా అవికూడా పని చేయడం లేదు. వీటి కోసం పలుమార్లు ప్రతిపాదనలు పంపించినా ఫలితం లేదని సిబ్బంది చెబుతున్నారు. ఆస్పత్రులకు వాచ్‌మెన్‌ల పోస్టులు మంజూరైనా వారినీ నియమించలేదు. 100 పడకల ఆస్పత్రికి ముగ్గురు వాచ్‌మెన్లను నియమించాల్సి ఉన్నా అదీలేదు. ప్రజారోగ్యానికి కీలకమైన ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేయాలని, పేదలకు ఉచిత వైద్యసేవలను విస్తృతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నోరు అదుపులో పెట్టుకోండి

జీవీ ఆంజనేలయు, శ్రీకృష్ణదేవరాయలు, మక్కెన మల్లికార్జునరావుపై ఎమ్మెల్యే ధూషణలు



ప్రజాశక్తి - వినుకొండ

వైసిపి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్‌పై టిడిపి నేతలైన లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు దుష్ప్రచారాన్ని సహించబోమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసభ్యకరమైన పదజాలంతో దూషణలకు దిగారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈపూరు మండలం కొండ్రముట్లలో ప్రచారానికి వెళ్లిన టిడిపి నేతలు అనిల్‌కుమార్‌ను కుక్క అంటూ తూలనాడారని, ఇతరులతోనూ ఆ మాట అనిపించారని అన్నారు. ఒక ఎంపీ స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడితే ఎలాగని ప్రశ్నించారు. వారు సభ్యత లేకుండా మాట్లాడ్డం వల్ల తానూ అదేవిధంగా మాట్లాడుతున్నానని దూషించారు. ఎక్కువగా మాట్లాడితే తానేంటో చూపిస్తానని, తననెవరూ ఏమీ చేయలేరని హెచ్చరించారు. టిడిపి నాయకులు తమ తీరు మార్చుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.



పింఛన్ల సొమ్మును మళ్లించిన జగన్

వైసిపిని వీడి టిడిపిలో చేరిన వారికి జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు ఆహ్వానం

ప్రజాశక్తి - వినుకొండ

అవ్వ, తాతల పింఛన్ల డబ్బుని కూడా సొంతానికి మళ్లించింది కాక ఆ నెపం ఎన్నికల కమిషన్ పైకి నెట్టాలని చూస్తున్నారంటూ రాష్ట్ర ప్రభుత్వంపై టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. వాలంటీర్లను వాడుకుంటూ టిడిపిపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పట్టణంలోని ఒకటో వార్డు సిద్ధార్థ నగర్‌కు చెందిన 29 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరగా వారిని జీవీ ఆంజనేయులతోపాటు మక్కెన మల్లికార్జునరావు టిడిపి కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపులు, సామాజిక మాధ్యమాల్లో వైసిపి అనుకూల వాలంటీర్లు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు. నిధుల కొరత వల్లే పింఛన్లు చేపట్టలేదే కాని వాలంటీర్లు లేకపోవడం వల్ల కాదన్నారు. ఆ డబ్బును జగన్ సొంత కాంట్రాక్టర్ల బిల్లులకు మళ్లించారని ఆరోపించారు. కూటమి అధికారంలోకి రాగానే పింఛనును రూ.4 వేలకు పెంచుతామని చెప్పారు. వైసిపి పాలనలో వినుకొండ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఐదేళ్లుగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వార్డుల్లో కనీస సమస్యలు కూడా పట్టించుకోలేదని విమర్శించారు. మక్కెన మాట్లాడుతూ జీవీ ఆంజనేయులు, లావు శ్రీకృష్ణదేవరాయలుపై నమ్మకంతోనే తెలుగుదేశంలోకి పెద్దఎత్తున చేరికలు జరుగుతున్నాయని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే 29వ వార్డులో ప్రధాన సమస్యలైన డ్రెయినేజీ, బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తారన్నారు. 2019లో వినుకొండ తాగునీటి పథకానికి ఆంజనేయులు రూ.160 కోట్లు తీసుకొస్తే తర్వాత ఎమ్మెల్యే అయిన బొల్లా ఆ పనులనే మూలన పడేశారని, టిడిపి అధికారంలోకి రాగానే తాగునీటి పథకాన్ని త్వరితగతిన పూర్తిచేసి పట్టణ ప్రజలకు అంకితం చేస్తామని చెప్పారు. ఇతర సమస్యలనూ పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు జి.సుబ్బారావు, వి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి : సిపిఐ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాలని, ఈ ఎన్నికల్లో 'ఇండియా' బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ ప్రాంతీయ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. సమావేశానికి సిపిఐ నాయకులు యు.రంగయ్య అధ్యక్షత వహించగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనకబడ్డ ప్రాంతాలకు నిధులు, రాజధాని నిర్మాణం,, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు పరిశ్రమ ఇవ్వకుండా బిజెపి ద్రోహం చేసిందని మండిపడ్డారు. ఎందరో ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కార్పొరేట్ శక్తులకు అమ్మేందుకు యత్నిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానులంటున్నా బిజెపి నోరు మెదపడం లేదన్నారు. బిజెపికి అనుకూలంగా ఉన్న పార్టీలు అవినీతి అక్రమాలకు పాల్పడినా చర్యలుండవని, వ్యతిరేకంగా మాట్లాడిన పార్టీలు, నాయకులపై ఈడి, సిబిఐ కేసులు బనాయిస్తూ జైళ్లలో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంబానీ, అదాని వంటి కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీలను చీలుస్తున్నారన్నారు. మతోన్మాదంతో దళిత, మైనారిటీలపై దాడులు చేస్తున్నారని, కులాల, మత ఘర్షణలతో ప్రజల్లో చిచ్చు పెడుతున్నారని చెప్పారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ బిజెపిని, దాన్ని అనుసరించే పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలన్నారు. ప్రజాస్వా మ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం 'ఇండియా' బ్లాక్ ద్వారానే సాధ్యమన్నారు. సమావేశంలో నాయకులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, చక్రవరం సత్యనారాయణ రాజు, వైదన వెంకట్, అంజిరెడ్డి, ఎస్.దేవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లావు శ్రీకృష్ణదేవరాయలు

వడ్డెర్లకు అండగా నిలబడతాం : టిడిపి

ప్రజాశక్తి - మాచర్ల

టిడిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి వడ్డెర్లు అండగా ఉన్నారని, వారి ఆర్థిక స్థితిగతులు మార్చేందుకు అండగా ఉంటామని టిడిపి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. స్థానిక నరిశెట్టి కళ్యాణ మండపంలో మాచర్ల నియోజకవర్గం వడ్డెర సామాజిక వర్గీయుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ మాచర్లలో వడ్డెర సామాజిక వర్గానికి చెందినవారు కొన్ని సమస్యలు తనదృష్టికి తెచ్చారని చెప్పారు. అధికారంలోకి రాగానే తన ఎంపీ నిధులతో కళ్యాణ మండపం నిర్మిస్తామని, శ్మశాన వాటికకు స్థలం కేటాయిస్తామని చెప్పారు. కాయకష్టం చేసి బతికే వడ్డెరలకు వారి పనులకు అవసరమైన ట్రాక్టర్లు, మిల్లర్లు, జెసిబిలు సబ్సిడీ ధరకు అందేలా చూస్తామన్నారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్ పక్కనే ఉన్న ఈ ప్రాంతం తాగు, సాగునీటి సమస్యతో అల్లాడిపోతోందని, ప్రతి ఇంటికీ నీరు అందించేందుకు తాను, బ్రహ్మారెడ్డి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు కలిసి వడ్డెర్ల వేలుతో వడ్డెర్ల కళ్లనే పొడుస్తున్నారని అన్నారు. తురక కిషోర్‌కు మున్సిపల్ చైర్మన్ పదవి ఇచ్చి అతనితో అరాచకాలు చేయిస్తున్నారని, వడ్డెర్ల ఆస్తులను ధ్వంసం చేయడం, వారిపై కేసులు పెట్టించడం వంటి చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. వడ్డెర్లే దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లుగా ఎమ్మెల్యే చిత్రీకరించారని అన్నారు. ఇసుక విషయంలో ప్రభుత్వ తీరు వల్ల భవన నిర్మాణ రంగంలో అధికంగా ఉపాధి పొందుతున్న వడ్డెరలు పనులు కోల్పోయారన్నారు. క్వారీ పనుల్లోనూ ఉపాధి కల్పోయారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఈ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు చిరుమామిళ్ల మధుబాబు, కె.దుర్గారావు, టి.ఆంజనేయులు, వి.కృపారావు, వీరస్వామి, వి.కోటేశ్వరరావు, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాలంటీర్లకే ఓట్ల బాధ్యతలు!

అధికార పార్టీ నేతల కొత్త వ్యూహాలు - ఆంక్షలు విధించినా మరో రూపంలో ఉపయోగించుకునే యోచన

ప్రజాశక్తి - గురజాల

వాలంటీర్లపై ఆంక్షలున్నా వారిని ఏదోఒక రూపంలో ఉపయోగించుకుని ఎన్నిల్లో లబ్ధి పొందాలని అధికార పార్టీ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. పింఛన్లు పంపిణీ చేయొద్దని, వారికి ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు, ఇతర పరికరాలను ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకూ స్వాధీనం చేసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ఉత్తర్వులిచ్చింది. ఈ నేపథ్యంలో వాలంటీర్లకు కొత్తగా ఫోన్లు, సిమ్ కార్డులు ఇవ్వాలని నాయకులు యోచిస్తున్నారు. ప్రభుత్వ ఫోన్లను స్వాధీనం చేయడానికి ముందుగానే అందులోని సమాచారాన్ని తామిచ్చే కొత్త ఫోన్లలోకి మార్చుకోవాలని చూస్తున్నట్లు తెలిసింది. సిమ్‌లను వాలంటీర్ల పేర్లతో కాకుండా ఇతరుల పేర్లతో తీసుకుంటే ఇబ్బందులు ఉండవనే ఆలోచనా చేస్తున్నట్లు తెలిసింది. పల్నాడు జిల్లాలో 4800 మంది వాలంటీర్లు ఉండగా వీరి ద్వారా ఎన్నికలోల లబ్ధిపొందాలని అధికార పార్టీ చూస్తుందనే విమర్శలు వస్తున్నాయి. ఇందుకోసం వీరికి ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తున్నారని, నరసరావుపేట, పెదకూరపాడు నియోజకవర్గాల్లో వాలంటీర్లకు రూ.10-20 వేల వరకు ప్యాకేజీ అందిందని సమాచారం. ఓటర్లకు డబ్బు పంపిణీ పనినీ వాలంటీర్లకు అప్పగించాలని చూస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో వాలంటీర్లపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలనే డిమాండ్లు వస్తున్నాయి.

అధరాపురపు తేజోవతి కన్నుమూత



ప్రజాశక్తి-గుంటూరు

సమాచార శాఖ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ ఏ.విఠల్‌రావు సతీమణి, సుప్రసిద్ధ రచయిత్రి అధరాపురపు తేజోవతి (88) ఆదివారం గుంటూరులో తుదిశ్వాస విడిచారు. తేజోవతి అనేక నవలలు, కథలు రాశారు. పూర్వ సంధ్య ప్రవర్తతే, మృత్యోర్మ, అమతంగమయ, విద్యార్థి లాంటి 15కు పైగా నవలలు, 250 దాక కథలు, 100కు పైగా రేడియో కథానికలు రాశారు. తేజోవతికి బొమ్మిడాల జాతీయ సాహిత్య పురస్కారం లభించింది. ఆ పురస్కారం ద్వారా వచ్చిన రూ.3లక్షలు తను చదివిన శారదనికేతనం విద్యాలయం అభివృద్ధికి విరాళంగా అందజేశారు. అలాగే నాగార్జున విశ్వవిద్యాలయం వారి సాహితీ పురస్కారం లభించింది. వృద్ధుల ఆశ్రమంకు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ఇప్పటికీ ప్రతి నెల అందిస్తున్నారు. గుంటూరులో సోమవారం ఉదయం 10 గంటలకు ఆమె స్వగృహంలో అంత్యక్రియలు నిర్వహిస్తారు.



వివేకానంద సెంట్రల్ స్కూల్లో ప్రమోషన్ డే వేడుకలు

ప్రజాశక్తి తెనాలి

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని వివేకానంద సెంట్రల్ స్కూల్లో ఆదివారం విద్యార్థులకు ప్రమోషన్ డే వేడుకలను నిర్వహించారు. వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ రావు అధ్యక్షతన జరిగిన వేడుకలలో ఆయన మాట్లాడుతూ ఒకటి నుంచి 11వ తరగతి వరకు గల విద్యార్థుల తరగతి ప్రమోషన్ డే నిర్వహించామన్నారు. జూన్ 1కి ప్రారంభమైన విద్యా సంవత్సరం మార్చి 31 ముగుస్తున్న నేపథ్యంలో ఈ వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. వాస్తవానికి డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారికి యూనివర్సిటీలలో కాన్వొకేషన్ డే నిర్వహించి, వారి పట్టాలను అందజేస్తారని అదే తరహాలో పాఠశాలలో కూడా విద్యార్థులు ఓ తరగతి నుంచి పై తరగతికి వెళుతున్న వారిని అభినందించేందుకు నిర్వహించిన కార్యక్రమంగా చెప్పారు. విద్యార్థుల్లో నూతనోత్సాహం నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



లూథరన్ చర్చిలో జరిగిన ఈస్టర్ పండగ వేడుకల్లో లోకేష్

సెయింట్ పాల్స్ చర్చిలో లోకేష్ ప్రార్థనలు

ప్రజాశక్తి మంగళగిరి

ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళగిరి సెయింట్ పాల్స్ లూథరన్ చర్చిని యువనేత నారా లోకేష్ ఆదివారం సందర్శించారు. క్రైస్తవ సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. యువనేతను క్రైస్తవ మతపెద్దలు సాదరంగా ఆహ్వానించి ఆశీస్సులు అందించారు. ఈస్టర్ సందర్భంగా క్రైస్తవ సోదరులకు లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. మానవాళి సుఖశాంతులతో జీవించడానికి క్రీస్తుబోధనలు దోహదపడతాయని, శత్రువులపైన కూడా ఏసుక్రీస్తు చూపిన దయ, క్షమాగుణాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు.

ప్రజాస్వామ్య పరిపుష్టికి ఓటే దివ్య ఔషధం



ప్రతిజ్ఞ చేస్తున్న సంస్థ సభ్యులు, వాకర్స్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజాస్వామ్యం మనుగడకు ఓటర్ల ఓటు హక్కు వినియోగించుకోవటమే దివ్య ఔషధమని లెట్స్‌వోట్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె.మాలకొండయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బృందావన్ గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద లెట్స్‌వోట్ సంస్థ సభ్యులు ఓటు వినియోగ ప్రాధాన్యతను తెలియ జేస్తూ, టీ షర్టు ధరించి, ప్లకార్డులు చేతపట్టి వాకర్స్‌ను పాద చారులను కలసి ఓటు హక్కు ప్రాధాన్యత కరపత్రాలను పంచుతూ చైతన్యపరిచారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ సభ్యులు లెట్స్‌వోట్ చేస్తున్న సామాజిక చైతన్యానికి హర్షం వ్యక్తం చేసి, 5వేలు ఇచ్చి ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ మాలకొండయ్య మాట్లాడుతూ అర్బన్ ప్రాంత ప్రజలు ముఖ్యంగా చదువుకున్న వారు, విద్యావంతులు, ఇతర వత్తులలో ఉన్నవారు ఓటు హక్కు వినియోగించుకోవడంలో ప్రదర్శిస్తున్న నిర్లిప్తత విచారకరమన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో దాదాపుగా నూరు శాతం ఓటు హక్కు వినియోగించుకుంటూ వారి ప్రజాస్వామ్యాన్ని కాపాడు కుంటూ హక్కులపై ప్రభుత్వాలను బహిరంగంగా ప్రశ్నిస్తా రని చెప్పారు. విద్యావంతులు, రాజకీయ, సామాజిక చైతన్యం కలిగిన గుంటూరు నగరంలో గత ఎన్నికలలో ఓటింగ్ శాతం చాలా తక్కువగా ఉండటం బాధాకరమని తెలిపారు. లెట్స్‌వోట్ సంస్థ ఏ రాజకీయ పార్టీకి అనుకూలం వ్యతిరేకం కాదని ఓటు హక్కు పై ప్రజలను జాగతి చేయటమే తమ లక్ష్యం అని వివరించారు. సామాజిక కార్యకర్త డాక్టర్ కె.శ్రీవిద్య, గుంటూరు చాప్టర్ కన్వీనర్ బాలాజీ శ్రీనివాస్, కె.వెంకట్రావు, మహమ్మద్ రఫీ, నగేష్ కన్నా, వీర రాఘవయ్య, వి.వి.కె.సురేష్, మొవ్వ చంద్రమౌళి, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

చర్మ ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణ

ప్రజాశక్తి-గుంటూరు

సమాజంలో నేడు కాస్మోటోలజీ ప్రాముఖ్యత ఎంతో ఉందని సీనియర్ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ పివికెఆర్ రామకృష్ణ అన్నారు. అరండల్‌పేటలో అవగాహన ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఆరోగ్యసభలో డాక్టర్ పివికెఆర్ రామకృష్ణ మాట్లాడుతూ చర్మ వ్యాధులు గత 40 సంవత్సరాలలో ఎంతగా మార్పుచెందాయో విపులంగా వివరించారు.చర్మ వ్యాధులు రావటానికి వత్తిడికి గురయ్యే జీవనశైలి, సమతుల ఆహారం తీసుకోకపోవడం కారణాలని అన్నారు. అన్ని ఆర్గాన్స్ కన్నా చర్మం అతి పెద్ద ఆర్గాన్ అని, కానీ అందరూ చర్మ ఆరోగ్యం విషయంలో అశ్రద్ధగా ఉంటున్నారని అన్నారు. వివిధ రకాల సౌందర్య సాధనాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించటం ఉత్తమం కాదని వివరిస్తూ, ఒంటి సబ్బులకు బదులు సున్నిపిండి, షాంపూ బదులు కుంకుళ్లు వాడటం చర్మానికి మంచిదని అన్నారు. తలలో చుండ్రు సమస్యకు కూడా షాంపూ బదులు కుంకుడులు మంచిదన్నారు. ప్రోటీన్ లోపం ఉన్న ఆహారపు అలవాట్ల వల్ల, వాతావరణ కాలుష్యం వల్ల జుట్టు రాలడం, బట్టతల వస్తుందన్నారు. రోజుకు రెండుసార్లు స్నానం చేస్తూ, తీసుకునే ఆహారంలో ఉప్పు, పంచదార, మైదాపిండి లాంటివి లేకుండా మసాలాలు, పచ్చడులు వీలైనంత తగ్గించి, పండ్లు, డ్రైఫ్రూట్స్, మిల్లెట్స్ లాంటివి ఆహారంలో చేర్చుకోవడం మంచిదని సూచించారు. మన చర్మంలో ఎలాస్టిక్ ఫైబర్ తగ్గితే చర్మంలో ముడతలు వస్తాయని తెలిపారు. కాటన్, కద్దరు దుస్తులు ధరించడం చర్మ ఆరోగ్యానికి మంచిదన్నారు. తర్వాత అవగాహన సభ్యులు అడిగిన వివిధ చర్మ సంబంధిత సమస్యలకు పరిష్కా రాలు, సలహాలు తెలియజేగా, యోగాచార్యులు, అవగా హన సీనియర్ సభ్యులు వివి రావు నేటి సమాజంలో ధ్యానం, యోగాల ప్రాముఖ్యత గురించి చెప్తూ ఎన్నో వ్యాధులను మన జీవన సరళి మార్చుకోవడం ద్వారా రాకుండా జాగ్రత్త పడి ఆరోగ్యంగా జీవించవచ్చని వివారించారు. సమావేశానికి కోఆర్డినేటర్‌గా టీ.వి. సాయిరాం వ్యవహరించగా, అవగాహన సీనియర్ సభ్యుడు కె.చంద్రశేఖర్, సీనియర్ కెమిస్ట్ శంకరరావు పాల్గొన్నారు.

పోక్సోయాక్ట్‌పై న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటురులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్ధసారధి ఆధ్వర్యంలో లైంగిక నేరాల నుండి చిన్నారులకు రక్షణ కల్పించే చట్టం-2012, బాధితుల పరిహార పథకం-2015, నల్సా పరిహార పథకం-2018 గురించి ఆదివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్ధసారధి మాట్లాడుతూ పోక్సోయాక్ట్ ప్రకారం బాధితులకు ఎలాంటి సహాయం అందించాలి, ఇటువంటి కేసులలో సున్నితత్వం ఉండాలని తెలిపారు. పర్మినెంట్ లోక్‌అదాలత్ జడ్జ్ పి.వి.రాంబాబు మాట్లాడుతూ కోర్టు వాతావరణం బాధిత చైల్డ్‌ని సౌకర్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. బాధిత మహిళకాని, చైల్డ్‌పట్ల, లాయర్లుగానీ, పోలీస్ అధికారులుగానీ, న్యాయ వ్యవస్థకు సంబంధించిన జడ్జి సున్నితత్వాన్ని, వారిపట్ల స్నేహభావాన్ని కలిగి ఉండాలని తెలియచేశారు. కార్యక్రమంలో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ ఎస్పీ కె.జి. వి.సరిత మాట్లాడుతూ పిల్లలపై లైంగిక వేధింపుల నివార ణకు మనవంతు బాధ్యతగా ఏమేం చేయాలో వివరించారు. ఈతరం పిల్లలలో ఉన్న తెలివిగానీ, వారు వాడే టెక్నాలజీగానీ, మనకి కూడా అవగాహన ఉండదని అలాంటి సామజిక మాధ్యమాల ద్వారా దుర్వినియోగం జరుగుతుందని, పిల్లలపై జరిగే శారీరక, మానసిక దాడుల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో రెండో అదనపు జిల్లా న్యాయస్థానం పిపి మధుసూదన్ మాట్లాడుతూ బాధిత మహిళగానీ, చైల్డ్‌గానీ ఫిర్యాదు చేయటానికి పోలీస్ స్టేషన్‌కు వస్తే వారితో ఎలా ప్రవర్తించాలి, జీరో ఎఫ్.ఐ.ఆర్ ప్రాముఖ్యతను వివరించారు. వారి స్టేట్మెంట్‌ని మహిళా పోలీసు అధికారి మాత్రమే రికార్డు చేయాలని, నేరానికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసిన తర్వాత నుండి రిమాండ్‌కి తరలించడం, నేరస్తుడి బెయిల్ అప్లికేషను సంబందిత వివరాలు తెలియచేశారు. బచ్‌పన్ బచావో ఆందోళన సంస్థ కో-ఆర్డినేటర్ తిరుపతిరావు పిల్లల అక్రమ రవాణా, పిల్లలపై శారీరక, మానసిక దాడుల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి, పోక్సో కోర్టు సీతారామకష్ణారావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి టి.లీలావతి ప్రసంగించారు.



పన్ను వసూళ్లలో జిఎంసికి 3వ స్థానం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని 1,95,906 అసెస్మెంట్లకుగాను మార్చి 31 నాటికి రూ.95 కోట్ల వసూళ్లతో రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచిందని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించిన నగర ప్రజలకు, నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ కార్యదర్శులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆస్థి పన్నుపై వడ్డీ రాయితీని నగర ప్రజలు విరివిగా సద్విని యోగం చేసుకున్నారని, పన్ను వసూళ్లలో రాష్ట్ర స్థాయిలో విశాఖ పట్నం, విజయవాడ తర్వాత 3వ స్థానంలో గుంటూరు నగర పాలక సంస్థ నిలిచిందన్నారు. 143.46 కోట్ల ప్రైవేటు డిమాండ్ గాను మార్చి 31 నాటికి రూ.95 కోట్లు వసూళ్లు చేయటం జరిగిందన్నారు. మార్చి 1 నాటికి రూ.64 కోట్లు వసూలు కాగా, ఆ తర్వాత రూ.31 కోట్లు వసూళ్లు అయ్యిందన్నారు.ఆదివారం ఒక్కరోజే రూ.3.83 కోట్లు వసూళ్లు అయ్యిందన్నారు.

నీటి సమస్యపై ఆందోళన వద్దు : కమిషనర్

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో వేసవి దృష్ట్యా ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడితే తమ దృష్టికి తీసుకురావాలని నగరపాలక సంస్థ కమిషనర్ వి నిర్మల్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వేసవి ఎండల తీవ్రతకు ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ముందస్తుగా నగరపాలక సంస్థ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులకు అవసరమైతే మంచినీటి సమస్య పరిష్కారానికి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించా మన్నారు. నగర పరిధిలో ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కారంకు టోల్ ఫ్రీ నెంబర్ 7093912653 ఏర్పాటు చేశామన్నారు. నగర పరిధిలో మంచినీటి సమస్యతో ఇబ్బంది పడే ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలన్నారు. అధికారులు తక్షణమే స్పందించి మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు.



చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

వైసీపీ జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు కృష్ణమోహన్ డిమాండ్

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ : సింగమల నియోజకవర్గ వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి వీరాంజనేయులుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సీటు కేటాయించడంపై చంద్రబాబు వీరాంజనేయులుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకుని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు పెరికల కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. ఆదివారం పొన్నూరు వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అని ప్రగల్భాలు పలుకుతున్న చంద్రబాబు దళితుడైన వీరాంజనేయులును హేళన చేస్తూ బహిరంగ సభలో కించపరచటం బాబు నిజస్వరూపాన్ని తెలియజేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల కొరత వల్ల విదేశాల నుంచి సూట్ కేసులు తెచ్చిన వారికి సీట్లు కేటాయించటం హాస్యాస్పద మన్నారు. చంద్రబాబు హయాంలో సరస్వతీ పుత్రుడైన వీరాంజనేయులకు ఉద్యోగం కల్పిస్తే మంచి ఉద్యోగంలో ఉండే వాడని ఎద్దేవా చేశారు. స్వశక్తితో తన కుటుంబాన్ని పోషిం చుకునేవాడిని చెప్పారు. దళితులు, కార్మికులపై చంద్రబాబుకు ఉన్న కుసంస్కారం రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెబుతారని చెప్పారు. మండల వైసీపీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పై కపట ప్రేమ నటిస్తున్న చంద్రబాబు కోటమికి ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. సమావేశంలో జడ్పిటిసి కర్లపూడి రమేష్, సర్పంచి జాలాది కనాజీ రావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల్లా అక్రమ వెంచర్లు!

- ల్యాండ్ కన్వర్షన్ చేయకుండానే ఇంటి ప్లాట్లు
- నకరికల్లు, గుండ్లపల్లి, చల్లగుండ్లలో ఇదే పరిస్థితి



ప్రజాశక్తి-నకరికల్లు

మండలంలో రియల్ ఎస్టేట్ అక్రమ వెంచర్లు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బ్రోకర్లు వ్యవసాయ భూములను తక్కువ రేట్లకు కొనుగోలు చేసి వ్యవసాయేతర భూము లుగా మార్చి ఈ వెంచర్లు వేస్తున్నారు. ల్యాండ్ కన్వర్షన్ చేయించకుండానే ఇంటి ప్లాట్లుగా మార్పు చేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. పంట పొలాలను ప్లా ట్లుగా మార్చి అమ్మకాలు కొనసాగించాలంటే ల్యాండ్ కన్వర్షన్ చేయించి ప్రభుత్వానికి 5 శాతం చలానా రూపంలో అందజేయాలి. నకరికల్లు, గుండ్లపల్లి, చల్ల గుండ్ల అడ్డరోడ్డులలో రహదారికి పక్కనే వెం చర్లు వేశారు. వాటిలో కొన్నింటికి ల్యాండ్ కన్వర్షన్ చేయించలేదు. దీనిపై తహశీల్దార్‌ను వివరణ కోరగా వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములుగా మార్చడానికి ల్యాండ్ కన్వర్షన్ తప్పనిసరిగా చేయించాలన్నారు. లేనిపక్షంలో వాళ్లందరికీ ఆర్డీవో ద్వారా నోటీసులు జారీ చేస్తామన్నారు. ఏప్రిల్ 3 లోగా మండలంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసిన వారి ల్యాండ్ కన్వర్షన్ ఆన్ లైన్ లో లేకపోతే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



చిలకలూరిపేటలోని ఓ చర్చిలో ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు

ఘనంగా ఈస్టర్ పండగ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఈస్టర్ పండగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం పట్టణంలోని పలు చర్చిలను సందర్శించారు. స్థానిక శాంతినిలయం, తండ్రి సన్నిధి, లూథరన్ చర్చిలకు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడారు. శాంతి నిలయం సేవలను ఆయన కొనియాడారు.



ఇమ్మాన్యుయేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో జివి ఆంజనేయులు దంపతులు

ప్రజాశక్తి-వినుకొండ

స్థానిక ఇమ్మాన్యుయేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు దంపతులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు సందర్శించారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఇమ్మాన్యుయేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి పునర్ని ర్మాణం కోసం భవిష్యత్తులో తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే వినుకొండ ప్రజలకు శాశ్వత తాగునీటి పథకాన్ని పూర్తిచేసి కానుకగా అందిస్తామని, ప్రతి రోజు ప్రతి బజారుకు మంచినీటిని సరఫరా చేసే బాధ్యత తాను వ్యక్తిగతంగా తీసుకుంటానని చెప్పారు.



ఒప్పిచర్లలోని ఫాదర్ హయ్యర్ లూథరన్ దేవాలయంలో....

ప్రజాశక్తి -కారంపూడి

మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలోని ఫాదర్ హయ్యర్ లూథరన్ దేవాలయంలో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి గొర్రెపాటి. సిముయోను ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. కె.జక్రయ్య, కె.దేవదాసు, కె.బాబు, కె.ఆదాం, కె.చిన్న యాకోబు, జి.దేవసహాయం, జి.మరియదాసు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -కారంపూడి

సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గంలోని కారంపూడి మండలం, కాచవరం గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని మాచర్ల నియోజకవర్గ వైసిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే చెప్పారు. ప్రతి మండలంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కలిసికట్టుగా పని చేయాలని కోరారు.

టిడిపితో పింఛన్‌దారులకు ఇబ్బంది: ఎమ్మెల్యే కాసు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

రాష్ట్రంలో వాలంటీర్,సచివాలయ వ్యవస్థను టిడిపి నిర్వీర్యం చేస్తున్నారని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని 18వ వార్డులో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ వాలంటీర్లను పెన్షన్లు పంచకుండా ఎన్నికల కమిషన్‌కు టిడిపి ఫిర్యాదు చేసి పింఛన్‌దారులను ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ కార్యలయాల చుట్టూ తిరిగి పింఛన్‌లు తెచ్చుకోవాలిన పరిస్థితి చంద్రబాబు వల్ల వచ్చిందని విమర్శించారు. చంద్రబాబు బిజెపితో కలిసి మోడీ కాళ్లపై పడి ఎన్నికల కమిషన్‌తో ప్రభావితం చేసేలా చేస్తున్నారని ఆరోపించారు. నేడు వాలంటీర్ వ్యవస్థను ఆపేశారని, రేపు సచివాలయ వ్యవస్థను ఆపేస్తారని, మరి ప్రజలను ఏమి చేస్తారని ప్రశ్నించారు. రానున్న రెండు నెలల వ్యవధిలో టిడిపి కారణంగా ఫించన్ దారులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. మళ్లీ తామే అధికారంలోకి వస్తామని, ఇదే వాలంటీర్ వ్యవస్థ ద్వారా పింఛన్ల పంపిణీ చేస్తామని అన్నారు. గురజాల నియోజకవర్గంలో అన్ని హామీలు అమలు చేశాం కానీ, తంగెడ,మాచవరం లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రం మిగిలి పోయిందని, వాటికి అనుమతులు వచ్చాయని రూ.180 కోట్లు జూన్‌లో వస్తాయని అన్నారు. 12 హామీలతో త్వరలో మరికొన్ని కలిపి పూర్తి స్థాయిలో మ్యానిఫెస్టో విడుదల చేస్తామని చెప్పారు.

గురజాల నియోజకవర్గంలో 6సార్లు పోటి చేశానని చెబుతున్న యరపతినేని శ్రీనివాసరావు ఇప్పటి వరకు మేనిఫెస్టోని ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. గురజాల నియోజకవర్గంలో బోర్ల నీరు తాగుతూ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, యరపతినేని ఆయన కొడుకు మాత్రం మినరల్ వాటర్ తాగుతున్నారని విమర్శించారు. ముప్పై ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని చెబుతున్న యరపతినేని ఒక్క గ్రామానికైన కృష్ణ నీటిని అందించారా అని ప్రశ్నించారు. శాసనసభ్యులుగా పదిహేనేళ్లు పనిచేశానని అంటున్న ఆయన గురజాలకు కనీసం నీళ్ళు ఇవ్వలేక పోయారని ఎద్దేవా చేశారు. కోనంకిలో అక్రమ మైనింగ్ చేసి సిబిఐ కేసులు పెడితే అందులో ఆర్యవైశ్యులను ఇరికించింది, బట్టీలకు రాయల్టీ పెట్టి వాళ్ళను ఇబ్బందులకు గురి చేయాలని చూసింది ఎవరో అని యరపతినేనిని ప్రశ్నించారు.



మధ్యాహ్న సమయంలో చిలకలూరిపేటలోని ఓ రోడ్డు..

దడ పుట్టిస్తున్న ఎండలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రోజు రోజుకి పట్టణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఆదివారం నాడు ఉష్ణోగ్రత 39 సెల్సియస్ డిగ్రీలుగా నమోదైయింది. మార్చి చివరిలోనే ఎండ తీవ్రత ఈవిధంగా ఉంటే ముందుముందు ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. సాధారణంగా ఏప్రిల్ చివరిలో వీయాల్సిన వడగాలులు మార్చిలోనే ప్రారంభ మయ్యాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు ,అర్ధరాత్రి తర్వాత మంచు కురుస్తుండటంతో ఏప్రిల్,మే,జూన్‌లో ఎండల తీవ్రత ఏ స్థాయిలో ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. గత 10 రోజులగా ఎండ తీవ్రత క్రమేపి పెరిగింది. గత నాలుగు రోజు లుగా వేడిగాలులు వీస్తున్నాయి. పనుల నిమిత్తం బయటకు వెళ్లిన వారు తమ పనులు ముగించుకుని ఉదయం పదకొండు లేదా పన్నెండు గంటలలోపే ఇళ్లు చేరుతున్నారు. సాధ్యమైనంత వరకూ బయటకు వెళ్లకుండా ఉండాలని, తప్పనిపరిస్థితుల్లో బయటకు వెళ్లా ల్సి వస్తే తలకు టవల్ చుట్టుకోవడమో లేక టోపి ధరించడమో చేయాలని వైద్యులు చెబుతున్నారు. రాగి జావా, బార్లీ నీరు తాగాలని, శరీర ఉష్ణోగ్రతలు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు.

ప్రతి పేద కార్మికుడికి ఇల్లు

ప్రజాశక్తి-వినుకొండ



సమావేశంలో మాట్లాడుతున్న జీవి ఆంజనేయులు

పట్టణముతో పాటు నియోజకవర్గంలో సొంత ఇల్లు లేని పేద కార్మికునికి ప్రభుత్వం ద్వారా నివేశనా స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపడతామని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, వినుకొండ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని కార్మిక కార్యాలయ ఆవరణలో భవన నిర్మాణ కార్మికులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, తాము అధికారంలోకి రాగానే ప్రతి పేద కార్మికునికి రెండు సెంట్లు నివేశన స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపడతామని చెప్పారు. ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం చేసిందన్నారు. నూతన ఇసుక పాలసీతో, ఇసుక కొరత సృష్టించారని, భవన నిర్మాణ రంగంలోని కార్మికులకు పనులు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. సమావేశంలో గౌరవ అధ్యక్షులు ఎస్.సైదా , జి.యలమంద, నియోజకవర్గ భవన్ నిర్మాణ కార్మికుల అధ్యక్షులు బి.శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కె. మీరావలి, ఉపాధ్యక్షులు కె.లక్ష్మీనారాయణ, షేక్ మస్తాన్, ఎస్. శ్రీను పాల్గొన్నారు.



ఆధునిక వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-నకరికల్లు

గ్రామీణ ప్రాంతాలలో రైతులు ఆధునిక వ్యవసాయంపై ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం, బాపట్ల వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చర్ బీఎస్సీ చివరి సంవత్సరం చదువు తున్న విద్యార్థులు రూపెనగుంట్లలో ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో సాగు అవుతున్న పైర్లు, వాటిలో సంభవించే చీడపీడల నివారణ, అధిక దిగుబడి పొందడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు చేశారు. అనంతరం గ్రామ సచివాలయ ఆవరణలో గ్రామపటం సమస్యలు వృక్షం వృత్త వలయం రకాల వంగ´డాలు వాటి ధరలు అంశాలపై రంగులతో చిత్రాలు వేసి అవగాహన కల్పించారు.



ఉచిత మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

హోంగార్డు సుభానిని ఆదర్శంగా తీసుకోవాలని దమ్మాలపాడు గ్రామ బంధువు అరబిందో ఫార్మా కంపెనీ అపరేషన్స్ ,ఇంజనీరింగ్ విభాగ అసోసియేట్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరెడ్డి అన్నారు. వేసవి సమయంలో బొల్లవరం అడ్డరోడ్డు వద్ద గత ఇరవై ఏళ్లుగా సుభాని చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. ఈ చలి వేంద్రంలో ఆదివారం ఆయన తన ఖర్చులతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చాలీచాలని జీతంతో కూడా సేవ చేయాలనే గొప్ప విషయమని కొనియాడారు. కె.కోటిరెడ్డి,వీరారెడ్డి, మీరావలి పాల్గొన్నారు.

'వసతి గృహ వార్డెన్‌ను సస్పెండ్ చేయండి'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మాచర్లలో మాచర్ల గౌతమ్ మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థుల మరణానికి వార్డెన్ నిర్లక్ష్య ధోరణి ప్రధాన కారణమని ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శీను నాయక్ అన్నారు. స్థానిక ఎన్. ఆర్.టి సెంటర్లో ఆదివారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
సోమవారం 1 ఏప్రిల్ 2024

మెరుగైన ఆరోగ్యంతోనే సమాజ సేవ

ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన విశ్రాంత న్యాయమూర్తి గ్రంధి గోపాలకృష్ణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : మెరుగైన ఆరోగ్యంతోనే సమాజానికి సేవచేసే అవకాశం కలుగుతుందని గుంటూరు జిల్లా విశ్రాంత న్యాయమూర్తి గ్రంధి గోపాలకృష్ణ తెలిపారు. ఆదివారం తెనాలిలో తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం, శ్రీ చక్ర సూపర్ స్పెషాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక బోస్ రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని విశ్రాంత జిల్లా ప్రధాన న్యాయమూర్తి గ్రంధి గోపాలకృష్ణమూర్తి ప్రారంభించి, ప్రసంగించారు. ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటేనే కాలగమనంలో ముందుకు వెళ్లగలమని అన్నారు. ప్రతి మనిషి ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినప్పుడు నిపుణులైన వైద్యులను సంప్రదించాలన్నారు. నేటి పరిస్థితుల్లో వ్యాయామం తప్పనిసరి అన్నారు. రానున్న ఎన్నికల్లో తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి సభ్యులు బోర్లగడ్డ గోపికృష్ణ సహాయ సహకారాలు అందించినట్లు తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అచ్యుత సాంబశివరావు తెలిపారు. శ్రీచక్ర సూపర్ స్పెషాలిటీ నుండి ఊపిరితిత్తులు, శ్వాసకోస


ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న విశ్రాంత జిల్లా ప్రధాన న్యాయమూర్తి గ్రంధి గోపాలకృష్ణ మూర్తి

నిపుణులు డాక్టర్ మీదునేశ్వర్ రెడ్డి, ఎముకలు, కీళ్ల, నరములు, వెన్నుపూస శాస్త్ర వైద్య నిపుణులు డాక్టర్ కమ్మెల హరీష్, అత్యవసర శస్త్ర వైద్య నిపుణులు కమ్మెల ప్రియాంక, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ మానస సింగరాజు వైద్యులు సేవలు అందజేశారు. దాదాపు 300 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మతోన్మాద బిజెపిని రానున్న ఎన్నికల్లో ఓడించాలి

సిపిఐ నాయకులు కోడూరు సాంబశివరావు సంస్మరణ సభలో వక్తలు

ప్రజాశక్తి - మంగళగిరి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని, దాని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మంగళగిరి పట్టణంలోని మైలార్ నగర్లో ఇటీవల మృతి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కోడూరు సాంబశివరావు సంస్మరణ సభ నాయకులు చిన్ని సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ముందుగా వక్తలు సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ముప్పాళ్ల తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రానున్న ఎన్నికల్లో బిజెపి కూటమికి 400 సీట్లు వస్తాయని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ఎదురుగాలి వీస్తుందని 100 సీట్లు రావడం కష్టమేనని అన్నారు. సాంబశివరావు నిరంతరం ప్రజల కోసం పనిచేసిన మహా వ్యక్తిని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ సాంబశివరావు ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు చేసి కమ్యూనిస్టు పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. రానున్న ఎన్నికల్లో మంగళగిరిలో ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థిని గెలిపించుకోవడానికి వామపక్ష పార్టీల కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు


కోడూరు సాంబశివరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జొన్న శివశంకరరావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఏ ప్రభాకర్, నందం బ్రహ్మేశ్వర రావు, జాలాది జాన్ బాబు పాల్గొన్నారు

ఆటోనగర్ ఏర్పాటుకు చర్యలు

వైసిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు కిలారి రోశయ్య, అంబటి మురళి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్



శాసనసభ్యునిగా 25 సంవత్సరాలు పని చేసి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన నరేంద్ర కుమార్ సచ్చిలునిగా ప్రజల ముందు మాట్లాడడం సిగ్గుచేటని, ప్రస్తుత పొన్నూరు ఎమ్మెల్యే, గుంటూరు వైసిపి పార్లమెంటు అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం పొన్నూరు నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రోశయ్య, పొన్నూరు వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మురళీకష్ణ మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే శ్రీ భావ నారాయణ స్వామి దేవస్థానం భూములు 19 ఎకరాలను లీజు ప్రాతిపదికపై తీసుకుని పొన్నూరులో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో విశ్వసించటం లేదని తద్వారా ఓటమి తప్పదనే బాధతో నరేంద్ర కుమార్ అసత్య ఆరోపణలకు దిగారని రోశయ్య ఎద్దేవా చేశారు.రానున్న ఎన్నికల్లో పొన్నూరు కోటలో తిరిగి రెండోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాగా వేస్తుందని స్పష్టం చేశారు. పాడి రైతుల బోనసులు కాజేసి వాటితో డివిసి ట్రస్ట్ పేరుతో ఆసుపత్రి నిర్మాణం చేసింది వాస్తవం కాదా ఆయన ప్రశ్నించారు . చేబ్రోలు మండలం లో 650 ఎకరాల్లో నరేంద్ర హయాంలోనే అక్రమ మైనింగ్ జరిగిందని చెప్పారు. పాడి రైతుల తరపున తాము నిలదీసిన తర్వాత పాడి రైతులకు బోనస్ ల చెల్లింపులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. చేబ్రోలు మండలం లో 650 ఎకరాల్లో నరేంద్ర హయాంలోనే అక్రమ మైనింగ్ జరిగిందని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సీఎం జగన్ సుపరి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీల సంక్షేమం పూర్తిస్థాయిలో జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో గుంటూరు వైసిపి పార్లమెంటు అభ్యర్థిగా తనకు, పొన్నూరు వైసిపి అసెంబ్లీ అభ్యర్థి మురళీకృష్ణకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కార్నర్ మీటింగ్‌లో ధూళిపాళ్ల నరేంద్ర

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు మండలంలోని ఆరెమండ గ్రామంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ. పార్టీల ఆత్మీయ (కార్నర్ మీటింగ్) సమావేశం ఆదివారం సాయంత్రం జరిగింది. సమావేశంలో పాల్గొన్న పొన్నూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు మాట్లాడారు. స్థానిక గ్రామ ప్రజలు మాట్లాడుతూ సైడు కాలువలు నిర్మించాలని, తుంగభద్ర వంతెన నుండి కొండముది వరకు మార్కెట్ యార్డ్ డొంక రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. సంగమేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి కట్టెంపూడి వరకు ఏఎంసి డొంక రోడ్డు వేయాలని, గ్రామంలో పశువుల ఆసుపత్రి నిర్మించాలని వారి దృష్టికి తెచ్చారు.



పొన్నూరు నుండి ఆరమండ మీదగా తెనాలి వరకు రాకపోకలు సాగించుకొనుటకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, గతంలో వాడుకలో ఉందని తెలిపారు. ఆగిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్నీ మరమ్మతులు చెసి ఉపయోగపడే విధంగా వాడుకులోకి తేవాలని కోరారు. తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి నరేంద్ర కుమార్ స్పందిస్తూ తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

రోడ్లు, తాగునీటి సమస్య పరిష్కరిస్తా

తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్

కొల్లిపరలో కూటమి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - కొల్లిపర



తనను గెలిపిస్తే మండలంలో రోడ్లు వేసి, తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని తెనాలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొలిపరలో ఏర్పాటు చేసిన కూటమి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. గత నాలుగు సంవత్సరాలుగా వైసిపి అధికారంలో ఉన్నప్పటికీ రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందన్నారు. కనీసం గుంటలు కూడా పూడ్చ లేని దౌర్భాగ్య స్థితిలో ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఎర్రి వెంకయ్య నాయుడు, భీమవరపు వేణుగోపాల్ రెడ్డి, భీమవరం కిషోర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు గుది బండిగోవర్ధన్ రెడ్డి, అద్దంకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మధురకవి రచనలను ప్రభుత్వమే వెలుగులోకి తేవాలి

ప్రజాశక్తి - తెనాలి

సాహితీ ప్రపంచంలో నూతన ఒరవడి సృష్టించిన మధురకవి నూతక్కి అబ్రహాం చిరస్మరణీయులని సినీ నటులు జీవా పేర్కొన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం రూరల్ గ్రామం కొలకలూరులోని అబ్రహం సమాధి వద్ద ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా


అబ్రహం సమాధికి నివాళులర్పిస్తున్న సినీ నటుడు జీవా, పుష్పరాజ్

జీవా మాట్లాడుతూ అబ్రహాం రచనలలో మత్కుణం, పాపక్షమ ఆయనకు ఎంతో గుర్తింపునిచ్చాయన్నారు. అయితే సాహిత్యంలో ఎంతో పట్టున్న అబ్రహం నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా సాహితీ వారసుడిగా ఎంతో ప్రాచుర్యం పొందారని చెప్పారు. ఆయన రచనలు ఎన్నో మరుగునపడి ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపించి వాటిని వెలుగులోకి తేవాలని కోరారు . ఆయన వెంట పాప క్షమ నాటక గాయకులు పులి పుష్పరాజ్, సాహితీ రత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి ఉన్నారు.


పంపిణీలో మాజీ మంత్రి ఆలపాటి, మనోహర్

తేలప్రోలులో రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

రంజాన్ వేడుకలను పురస్కరించుకుని రూరల్ గ్రామం తేలప్రోలు పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహమ్మద్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ముస్లిం మైనారిటీలతో వారు మాట్లాడారు. మైనారిటీల సంక్షేమానికి కూటమి పార్టీలు కట్టుబడి ఉన్నాయని చెప్పారు. అనంతరం రంజాన్ తోఫా పంపిణీ చేశారు కార్యక్రమంలో గ్రామంలోని ముస్లిం మైనార్టీలు, ట్రస్ట్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టా ఉత్సవంలో పాల్గొన్న మనోహర్

ప్రజాశక్తి - తెనాలి : స్థానిక గంగానమ్మపేట తిరుపతమ్మ ఆలయం సమీపంలోని గోపాలకృష్ణ స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో జనసేన, టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, స్థానికులు, కూటమి పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దళితులను హేళన చేసే పార్టీలకు గుణపాఠం చెప్పాలి : కంతేటి

ప్రజాశక్తి - మంగళగిరి

దళిత ట్రక్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే సీటు ఇచ్చారని హేళన, అపహాస్యం చేస్తూ అగ్రకుల అహంకారాన్ని వ్యక్త పరుస్తూ చంద్రబాబునాయుడు దిగజారారని మంగళగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్ విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం, వైఎస్ఆర్సీపీ పార్టీలు దళితులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నాయన్నారు . అనాదిగా అణిచివేతకు గురైన దళితులను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్య అనే అస్త్రంతో చైతన్య పరిచారన్నారు. అగ్రవర్ణాలు ఇంకా ప్రాచీన కాలంలోనే ఉండి దళితులను అవమానపరుస్తున్నారన్నారు. దళితులను హేళన చేసిన, అవమానపరిచిన పార్టీలకు సార్వత్రిక ఎన్నికల్లో దళితులు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్ దళితులపై ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారే కానీ, మణిపూర్ ఘటనను ఎందుకు ఖండించలేదని ఆయన ప్రశ్నించారు. దళితులకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీనే అని ఆయన అన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు ముసుగు తొలగించాలి

ఎన్నికల కమిషన్‌కు దళిత సంఘాల ఐక్యవేదిక వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్రంలో ఉప ప్రధాని, రక్షణ శాఖ ఆర్థిక శాఖ, రైల్వే శాఖ, కార్మిక శాఖ లాంటి ఎన్నో పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నెతెచ్చిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ముసుగులు వేయడం దారుణమని దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ కట్టపోగు ఉదయ భాస్కర్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ అన్నారు. భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తులు పెంచేందుకు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్‌ను నియమించి ఆయన సిఫార్సులను అమలు చేసి హరిత విప్లవం తీసుకువచ్చి అధిక దిగుబడులను సాధించడమే కాకుండా మిగులు ధాన్యాలను భారతదేశానికి అందించిన బాబు జగజ్జీవరావుకే ఆ ఘనత దక్కుతుందని అన్నారు. జాతీయస్థాయిలో అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందిన జాతీయ, మానవతవాది బాబు జగజ్జీవన్ రామ్ జయంతి ఏప్రిల్ 5 న స్మరించుకోవడానికి ఆయన విగ్రహాలకు వేసిన ముసుగులను తొలగించే అంశంపై ఒక్కసారి పునః పరిశీలన చేయాలని ఎన్నికల కమిషనర్ కు విన్నవించారు.

నూరు శాతం పన్నుల వసూళ్లు లక్ష్యం

నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి

పన్ను బకాయిదారులను స్వయంగా కలసిన కమిషనర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నూరు శాతం పన్నుల వసూలు లక్ష్యంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో సిబ్బంది పని చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సి.రవి చంద్రారెడ్డి అన్నారు. ప్రభుత్వం వడ్డీ రాయితీ కల్పించిన నేపథ్యంలో ఆస్థి పన్ను బకాయిలు ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ సి. రవి చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం మున్సిపల్ కమిషనర్ రవి చంద్ర రెడ్డి పన్ను బకాయిదారులను స్వయంగా కలిసి వడ్డీ రాయితీ పథకాన్ని వివరించి బకాయి పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో రూ 6 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని, ప్రభుత్వ వడ్డీ రాయితీ పథకం ఆదివారంతో ముగిసిందని తెలిపారు. రూ 3.25 కోట్ల వసూలు అయినట్లు పేర్కొన్నారు. రూ 2.75 కోట్లకు పైగా ఉన్న బకాయిలు వసూలు చేసి 100 శాతం పన్ను వసూలుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. వడ్డీ రాయితీ నేపథ్యంలో ప్రజలు వార్డు సచివాలయ సెక్రెటరీలకు ఫోన్ చేసి స్వయంగా వారే ఇంటికి పిలిచి పన్ను చెల్లించారన్నారు. రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా పురపాలక శాఖ ఆధ్వర్యంలో పన్ను వసూళ్లపై బృందాలు ఏర్పాటు చేసి బకాయిదారులకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి షేక్ అబ్దుల్ జబ్బర్, రెవెన్యూ ఇనస్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




పన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆరోగ్య హక్కు చట్టం హామీని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి

ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్

ప్రజాశక్తి - మంగళగిరి

అత్యవసర సమయంలో డబ్బులు లేకుండా వైద్యం చేయాలంటే తప్పనిసరిగా ఆరోగ్య హక్కు చట్టం అమలు కావాలని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్ అన్నారు. దీనికి సంబంధించి ప్రచార పత్రాన్ని ఆయన ఆదివారం మంగళగిరి పట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ, బడ్జెట్‌లో కేవలం 1.75శాతం మాత్రమే వైద్య రంగానికి కేటాయిస్తున్నారని, నిధులు పెంచాలని ప్రజారోగ్య వేదిక తరపున గతం నుంచి డిమాండ్ చేస్తూ వస్తున్నామని అన్నారు. ఆరోగ్య హక్కు చట్టం అమలు చేస్తామని హామీ ఇస్తూ ఆయా రాజకీయ పార్టీలు వారి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య హక్కు చట్టం అమలు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అదే విధంగా రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయాలన్నారు. ప్రధానంగా రాజధాని నియోజకవర్గం లోని మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్ష్యానికి గురవుతూ వస్తోందని విమర్శించారు. మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరిందని విజయవాడ గుంటూరు నగరాల మధ్యన మంగళగిరి కీలకంగా ఉందని అన్నారు. జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతూ ఉంటాయని ఈ నేపథ్యంలో మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయటం వల్ల అత్యవసర వైద్యం అందుతుందని ప్రాణాలను నిలబెట్టిన వారవుతారని అన్నారు. ప్రభుత్వాసుపత్రికి కొత్త భవనాన్ని నిర్మించి ఐదుగురు వైద్యులను ఏర్పాటు చేయాలని, తాము ఎప్పటినుంచో డిమాండ్ చేస్తూ వస్తున్నామని ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులైన దీనిపై దష్టి పెట్టి హామీని మేనిఫెస్టోలో చేర్చి గెలిచిన తర్వాత అమలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్య వేదిక నాయకులు బి రాజేష్, డాక్టర్ మాజేటి వంశీ కృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మేనిఫెస్టో కాపీని విడుదల చేసిన డాక్టర్ సాయిప్రసాద్ తదితరులు



ఎండిపోయిన గుండ్లకమ్మ నది

గొంతెండిన గుండ్లకమ్మ

- **20 గ్రామాలకు పైగా తాగునీటి కష్టాలు**
- **మూలనపడ్డ రక్షితనీటి పథకాలు**
- **నీరు, మేత లేక అల్లాడుతున్న మూగజీవాలు**

ప్రజాశక్తి- వినుకొండ

ఏడాది వర్షాబావ పరిస్థితులు, భూగర్భ జలాలు అడుగంటడం, మండుతున్న ఎండలు వెరసి ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. వాగులు, వంకలు, నీటి సౌలభ్యం ఉన్న కాలవలు, చివరికి నదులు కూడా ఎండిపోయి వేలవేల పోవడంతో త్రాగు, సాగునీటి కష్టాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎండ తీవ్రతతో మూగ జీవాలు సైతం త్రాగునీరుకు, మేతకు అల్లాడిపోతున్నాయి.

వినుకొండ, నూజెండ్ల మండ లాల్లోని సుమారు 20 గ్రాముల పైగా ప్రజలకు తాగునీరు ఆధారితమైన గుండ్లకమ్మ నది ఎండిపోవటంతో ఆ ప్రాంత ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఆయా గ్రామాల్లోని రక్షిత మంచినీటి పథకాలు మూలన పడ్డాయి. వినుకొండ మండలంలోని అందుగల కొత్తపాలెం, శివాపురం, చీకటి గల పాలెం, రామిరెడ్డిపాలెం, పార్వతీ పురం గ్రామాలతో పాటు నూజెండ్ల మండలంలోని నాగిరెడ్డిపల్లి, తంగిరాల, లింగముక్కపల్లి, పాత నాగిరెడ్డిపల్లి, అయినవోలు, అన్నవరం, తెల్లపాడు, ఉప్పలపాడు, జంగాలపల్లి, త్రిపురా పురం , పువ్వాడ, ములకాలూరు, కొండ్రప్రోలు తదితర గ్రామాలు కేవలం గుండ్లకమ్మ నదిపై ఆధారపడి ప్రజలు జీవిస్తుంటారు. గుండ్లకమ్మ నది ఎండిపోవటంతో ఆయా గ్రామాల్లోని రక్షిత మంచినీటి పథకాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఉప్పలపాడు గ్రామంలోని గురుకుల బాలికల వసతి గృహానికి తాగునీరు గుండ్లకమ్మ నది నుండి సరఫరా కావాల్సి ఉంది. నది ఎండిపోయి గురుకుల పాఠశాల విద్యార్థినిలు ఇబ్బంది పడుతున్నారు. గత 20 రోజులుగా గుండ్లకమ్మ నది పరివాహిక ప్రాంతాల్లోని గ్రామాల్లో తాగునీటి ఎద్దడితో ప్రజలు అనేక కష్టాలకు గురవుతున్నారు. గత ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటడంతో గతంలో ఉన్న బోర్లు కూడా మొరాయించాయి. దీనితో గత పది రోజులుగా పంచాయతీ పాలకులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు బోర్లు వేయించి నీటిని సరఫరా చేయాలని ప్రయత్నాలు చేస్తున్న సాధ్యం కావడం లేదని ప్రజలు అంటున్నారు. ఆయా గ్రామాల్లోని మూగజీవాలకు కూడా తాగునీరు లేక అల్లాడిపోతున్నాయి. నీటి కోసం ఆయా గ్రామాల్లోని ప్రజల ప్రతిరోజు నేటి యుద్ధాలు చేస్తున్నారు. బావులు, కుంటలు, నీటి ఊట కుంటలపై ఆధారపడుతున్నారు. గుండ్లకమ్మ నదిలో 20 అడుగులకు పైగా నీటి ఊట కుంటలను ఏర్పాటు చేసుకొని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసుకున్న పరిస్థితి నెలకొంది. కొన్ని గ్రామాల్లో ఉన్న బావులను శుభ్రం చేసుకుని మోటార్ల ద్వారా రక్షిత మంచినీటి పథకాలకు పంపింగ్ చేసి కొంతమేర తాగునీటి అవసరాలను తీర్చుకుంటున్నారు. అయినవోలు గ్రామంలో రక్షిత మంచినీటి ట్యాంకు వద్ద ఉన్న చేదుడు బావిని శుభ్రం చేసుకొని బావి నుండి వచ్చే ఊట నీటిని మోటర్ ద్వారా ట్యాంకు నింపుకుంటు న్నారు. రోజువారి అవసరాలకు నీరు సరిపోక గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతంలోని గ్రామాలు బిందెలతో గుండ్లకమ్మ నుండి మోసుకుని పరిస్థితి నెలకొంది. పంచాయతీ పాలకులు, అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోతే రానున్న వేసవికాలంలో తాగునీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చి ప్రజలకు గొంతు ఎండే పరిస్థితి నెలకొంటుందని, వెంటనే అవకాశం ఉన్నచోట బోర్లు వేసి నేటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.



నిరుపయోగంగా రక్షితనీటి పథకం



అడుగంటిన బావి





గుజ్జనగుండ్ల వాకింగ్‌ట్రాక్‌లో వాకర్స్‌తోమాట్లాడుతున్న పెమ్మసాని, మాధవి

వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుంది : గల్లా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి అధికారంలోకి వచ్చినా వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుందని ఆ పార్టీ గుంటూరు పశ్చిమ అభ్యర్థి గల్లా మాధవి తెలిపారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఆమె మీడియాతో మాట్లాడుతూ వాలంటీర్లను కొనసాగిస్తామని చంద్రబాబు నాయుడు ఇప్పటికే స్పష్టంగా చెప్పారన్నారు. తమకు అనుకూలమైన కాంట్రాక్టర్లుకు సొమ్ములు చెల్లించిన వైసిపి ప్రభుత్వం పింఛన్లు ఇవ్వడానికి ఖజానాలో సొమ్ము లేకుండా చేసిందని అందువల్ల జాప్యం జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీ ముసుగులో ఓటర్లకు కూడా నగదు పంపిణీకి వాలంటీర్లను వైసిపి ఉపయోగించుకోవాలని చూసిందని ఈవిషయాన్ని గమనించే ఎన్నికల కమిషన్ వారిని తాత్కాలికంగా నిలిపివేసిందని తెలిపారు. పింఛన్ల పంపిణీకి ప్రభుత్వ ఉద్యోగులు వేలల్లో ఉన్నారన్నారు. అయితే ప్రభుత్వ తప్పిదాన్ని వైసిపి నాయకులు చంద్రబాబు నాయుడుపై మోపుతూ లేని అభాండాలు వేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై తాను దృష్టి సారించానని చెప్పారు. అంతకు ముందు గుజ్జనగుండ్లలో ఆమె టిడిపి గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అలాగే పార్టీ సీనియర్ నాయకుడు నిమ్మల శేషయ్య కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాధవి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.పార్టీ కార్యాకర్తలకు ఎప్పుడూ అందు బాటులో ఉంటామని తెలిపారు.బిసిలకు టిడిపి తగిన ప్రాతినిధ్యం కల్పించిందన్నారు. వాకింగ్ ట్రాక్‌ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చంద్రశేఖర్, గల్లా మాధవి హామీ ఇచ్చారు.

వైసిపి, బిజెపి కూటమిని ఓడించాలి

కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 8 గ్యారెంటీల కరపత్రాలు పంపిణీలో నాయకులు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని వడ్డేశ్వరంలో సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోకు సంబంధించిన కాంగ్రెస్ ఎనిమిది గ్యారెంటీలు కరపత్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి షేక్ సలీం ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఇన్చార్జి సలీం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన 8 గ్యారెంటీల కరపత్రాలను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేయడం జరిగిందన్నారు. కరపత్రాల్లోని పార్టీ ప్రకటించిన ఎనిమిది గ్యారెంటీలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, వైఎస్ఆర్సీపీలు మోడీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నాయన్నారు. బిజెపి కూటమిని, వైసిపిని ఓడించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటాన్ సుభాని, పార్టీ మండల మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ జల్నా, కాంగ్రెస్ నాయకులు షేక్ మస్తాన్ వలి, సుభాని పాల్గొన్నారు.



వడ్డేశ్వరంలో కాంగ్రెస్ గ్యారంటీ పత్రాలను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు సలీం తదితరులు